



ఎదురుచూపులు

- జిల్లాలో మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు కరువు
- నిజామాబాద్ మార్కెట్ కమిటీకి నాలుగేళ్లుగా పాలకవర్గం లేదు
- పూర్తి స్థాయి కమిటీ లేక రైతులకు తప్పని ఇబ్బందులు
- నామినేటెడ్ పోస్టుల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు
- ఎమ్మెల్యేలను కలుస్తూ అవకాశం ఇవ్వాలని ఆశావహుల వేడుకోలు

నిజామాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో రైతులకు ఉపయోగపడే మార్కెట్ కమిటీలకు పాలకవర్గాల నియామకం లేదు. రైతులను పట్టించుకునే వారు లేరు. ఆదాయం వచ్చే మార్కెట్‌లకు ఏళ్ల తరబడి చైర్మన్, సభ్యుల నియామకాలు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టించుకునేవారు లేకపోవడం వల్ల వ్యాపారులు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. ధరలు తగ్గినప్పుడు పాలకవర్గం ఉంటే వ్యాపారులతో చర్చించే అవకాశం ఉన్నా గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇప్పటి వరకు నాలుగు మార్కెట్‌లకు చైర్మన్లు, సభ్యులు లేరు. మిగతా మార్కెట్‌ల సభ్యుల పదవీ కాలం కూడా త్వరలో పూర్తయ్యే అవకాశం ఉంది. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో నేతలు కూడా గట్టి ప్రయత్నాలను చేస్తున్నారు. నామినేటెడ్ పోస్టులు కావడంతో వీటిని త్వరగా భర్తీ చేయాలని జిల్లా ఎమ్మెల్యేల ద్వారా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.



జిల్లాలో ఏడు వ్యవసాయ మార్కెట్ కమిటీలు

జిల్లాలో ఏడు వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, వర్ని, కమ్మర్‌పల్లి, కోటగిరి, వేల్పూర్ మార్కెట్ కమిటీలు ఉండగా వీటిలో నాలుగింటికి పాలకవర్గం లేదు. మూడింటిలో పాలకవర్గం కొనసాగుతున్నాయి. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నాలుగేళ్లుగా చైర్మన్ నియామకం లేదు. రాష్ట్రంలోనే ఈ మార్కెట్‌కు భారీగా ఆదాయం వస్తుంది. పసుపు, మొక్కజొన్న, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ఈ మార్కెట్‌లో అమ్మకాలను చేస్తారు. నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఈ మార్కెట్‌కు 2019 నుంచి ఇప్పటి వరకు పాలకవర్గాన్ని నియమించలేదు. ప్రతి సంవత్సరం ఈ మార్కెట్‌లో వందల కోట్ల వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జరుగుతూనే అప్పటి ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు. పాలకవర్గ చైర్మన్, సభ్యుల నియామకం చేపట్టలేదు. నాలుగు నియోజకవర్గాల పరిధిలో నేతలు పట్టుపట్టడంతో భర్తీ చేయలేదు. ఈ నాలుగేళ్లలో రైతులు వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునేందుకు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా పసుపు రైతులు ధర తక్కువగా వచ్చిన సమయంలో ఆందోళనలు నిర్వహించిన పట్టించుకునేవారు కరువయ్యారు. వ్యాపారులు పెట్టిందే మద్దతు ధరగా మారింది. రైతులకు గిట్టుబాటు ధర రాకున్నా విధిలేని పరిస్థితుల్లో అమ్మకాలను చేశారు. ఎన్నిమార్లు రైతులు, రైతు సంఘాల నేతలు పాలకవర్గాన్ని నియమించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. వారికి అవకాశం ఇవ్వలేదు. ఇదే మార్కెట్‌తో పాటు ఆర్మూర్, బోధన్, వర్ని మార్కెట్ కమిటీల పాలకవర్గాలు కూడా ఖాళీగా ఉన్నాయి. వీటిని కూడా అప్పటి ప్రభుత్వం భర్తీ చేయలేదు. ఎమ్మెల్యేలు ఈ పోస్టుల భర్తీ కోసం ప్రయత్నాలు చేయకపోవడంతో భర్తీ కాలేదు. బీఆర్ఎస్ నేతలు కొంత మంది ఈ పోస్టుల కోసం ప్రయత్నాలు చేసినా సామాజిక సమీకరణాల్లో భాగంగా పోస్టులను భర్తీ చేయలేదు.

త్వరలో ముగియనున్న పదవీకాలం

కోటగిరి, కమ్మర్‌పల్లి, వేల్పూర్ మార్కెట్ కమిటీల చైర్మన్లు, పాలకవర్గం పదవీకాలం కూడా త్వరలో పూర్తి కానుంది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న నామినేటెడ్ పోస్టులనే భర్తీ చేసేందుకు సిద్ధమవుతుంది. గత ప్రభుత్వ హయాంలో నియమించిన వారిని తొలగించింది. మార్కెట్ కమిటీ పై కూడా ఒకటి రెండు రోజుల్లో దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తుంది. ఈ పాలకవర్గాలను కూడా తొలగిస్తే ఏడు మార్కెట్‌ల పాలకవర్గాలు ఖాళీగా ఉండనున్నాయి. ఈ మార్కెట్ కమిటీల పాలకవర్గాల ఏర్పాటుపై కాంగ్రెస్‌కు చెందిన నేతలు ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నారు. నామినేటెడ్ పదవుల్లో తమను నియమించాలని కోరుతున్నారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీకి మాత్రం ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచే కాక ఇతర నియోజకవర్గాలకు చెందిన సీనియర్ నేతలు ప్రయత్నాలను చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా ఈ మార్కెట్ కమిటీల పాలకవర్గాలు భర్తీ అయ్యే అవకాశం ఉంది.



గోదాదేవి కల్యాణోత్సవంలో దిల్‌రాజు కుటుంబసభ్యులు

కన్నుల పండుగగా గోదాదేవి కల్యాణం

మోపాల్, జనవరి 14:మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో ఉన్న ఇందూరు తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం గోదాదేవి కళ్యాణోత్సవం వేద పండితులు, అర్చకులు, స్వాములు సంపత్‌కుమారాచార్య రోహిత్‌కుమారాచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కోలహాలంగా మారింది. భక్తి పాటలపై ప్రముఖ నిర్మాత, ఆలయ కమిటీ చైర్మన్ దిల్‌రాజు ఆటపాటలతో చిందులు వేశారు. అందరిని భక్తి పారవశ్యంలో మునిగేల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి దంపతులు, విజయసింహా దంపతులు, దిల్‌రాజు దంపతులు, నరాల సుధాకర్, నర్సారెడ్డి, రవీందర్ యాదవ్, లక్ష్మి, గంగారెడ్డి, సాయిలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు ఎమ్మెల్యే ధన్‌పాల్ పూజలు

ఖిల్లా, జనవరి 14: నగరంలోని పెద్ద రాంమందిర్‌లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదట రాముల వారిని దర్శించుకొని అనంతరం గోకల్ సేవా కార్యక్రమం నిర్వహించిన గోపూజ కార్యక్రమంలో పాల్గొని గోమాత ఆశీర్వాదం తీసుకున్నారు. ఈనెల 22న అయోధ్య రామమందిరం పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో దీపావళి జరుపుకోవడానికి రామజ్యోతులు వెలిగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగొళ్ల లక్ష్మీనారాయణ, ఇల్లెందుల ప్రభాకర్, మఠం పవన్, రాజు, సేవాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు.



గోమాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

17న మంత్రి తుమ్మల రాక

నందిపేట, జనవరి 14: మండలంలోని ఆంధ్రనగర్ గ్రామానికి ఈనెల 17వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రానున్నారని ఆంధ్రనగర్ ఎన్‌టీఆర్ విగ్రహ నిర్మాణ కమిటీ తెలిపింది. ఇటీవల గ్రామం నోడిఒడ్డున ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్‌టీ రామారావు విగ్రహ ప్రతిష్ఠాపన చేయడానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో పాటు మాజీమంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి రానున్నారని ఎన్‌టీఆర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు.



ముందుకు సాగని..

మన ఊరు మన బడి

- పనులు పూర్తయినా మంజూరు కాని బిల్లులు
- కొత్త ప్రభుత్వంపైనే ఆశలు



• పైకప్పు తొలగించిన పోలీసు లైన్ ఉన్నత పాఠశాల

నిజామాబాద్ అర్బన్, జనవరి 14: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గత ప్రభుత్వం మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. నిధుల కొరతతో పనులు ముందుకు సాగడం లేదు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణాలోపంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. అనేక పాఠశాలల్లో పనులు ప్రారంభించిన అవి మధ్యలోనే నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జిల్లాలో మొదటి దశలో 108 పాఠశాలల ఎంపిక కాగా వాటిలో ఇంకా 46 పాఠశాల లకు టెండర్‌లు పూర్తికాలేవంటే పనులు ఏవిధంగా జరుగుతున్నాయో అర్థమవుతుంది. జిల్లాలోని 29 మండలాలలో మొదటి దశ కింద 108 పాఠశాలలను ఎంపిక చేశారు. అందులో 62 పాఠశాలలకు టెండర్‌లు కాగా మిగలిన 46 పాఠశాలలకు మాత్రం ఇంకా టెండర్‌లు కాలేదు. గత ఏడాది మార్చి, ఏప్రిల్‌లో అధికారులు సమీక్ష జరిపి జూన్‌లో పాఠశాలల ప్రారంభంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించినా విద్యాసంవత్స రం పూర్తి కావస్తున్నప్పటికీ ఇంకా పనులు పూర్తి కాలేదు. కొత్త ప్రభుత్వం బడుల బలోపేతానికి చిత్తశుద్ధితో ఉందని సీఎం ప్రకటించిన నేపథ్యంలో మన ఊరు మన బడి పథకాన్ని కొనసాగిస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ కొనసాగిస్తే తక్షణమే నిధులు కేటాయిస్తే రాబోయే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే టెండర్లు పూర్తయిన పాఠశాల ల్లో పనులు అసంపూర్తిగా జరిగాయి. కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం తో కాంట్రాక్టర్లు మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను చేసేందుకు చేతులెత్తేశారు. కొన్ని పాఠశాలలకు టెండర్లు పూర్తయినా నిధులు విడుదల కాకపోవడంతో పనులను మధ్యలోనే ఆపివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొత్త ప్రభుత్వంలో విద్యాశాఖకు మం త్రి లేకపోవడం, మన ఊరు మన బడి పనులపై సమీక్షించే వారు లేకపోవడంతో పనులన్నీ నిలిచిపోయాయి.

అసంపూర్తిగా పనులు

జిల్లాలో 108 ప్రభుత్వ పాఠశాలలు మన ఊరు మన బడి కింద ఎంపిక చేయగా ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో పనులు పూర్తికాలేదు. ఎన్నికలకు ముందు కొన్ని నియోజకవర్గాలలో కొన్ని పాఠశాలలకు గత ప్రభుత్వం హడావిడిగా పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు నిర్వహించింది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇంకా చాలాచోట్ల పను లు అసంపూర్తిగానే ఉన్నాయి. చాలాచోట్ల పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలివేయడంతో వాటి మధ్యే విద్యార్థులకు పాఠాలు చెప్పే పరిస్థితి నెలకొంది. గదులు లేక ఆరుబయటే విద్యార్థులు చదువుకునే పరిస్థితి ఉండగా మధ్యాహ్న భోజన షెడ్ల నిర్మాణం, వంట గదుల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. జిల్లాకేంద్రంలో కోటగల్లి బాలికల పాఠశాల పూర్తిగా శిథిలావస్థలో ఉండగా గత యేడాదే పనులు చేపట్టాల్సి ఉండగా టెండర్ కాకపోవడంతో పనులు ప్రారంభంకాలేదు. ప్రస్తుతం టెండర్ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించడంలేదు. నగరంలోని దుబ్బా ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి టెండర్‌లు వేసినప్పటికీ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లు మధ్యలోనే పనులు నిలిపివేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. జిల్లావ్యాప్తంగా చాలా పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. కొన్నిచోట్ల టైల్స్ మరికొన్నిచోట్ల మరుగుదొడ్లు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితులున్నాయి. కొన్నిచోట్ల ఎలక్ట్రిసిటి పనులు కూడా పూర్తి కాలేదు. చాలా వరకు పాఠశాలల్లో తాగునీటితో పా టు ఇతర ఇబ్బందులు ఉన్నాయి. నగర నడిబొడ్డున ఉన్న పోలీస్ లైన్ ఉన్నత పాఠశాల మొదటి దశలోనే ఎంపిక కాగా పాఠశాల పైకప్పును తొలగించి నూతన రేకుల షెడ్డును వేసేందుకు పనులు ప్రారంభించారు. కానీ పైకప్పు తొలగించి మూడు నెలలవుతున్నా ఇంకా పనులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలలోనే చదువు చెబుతున్నారు.

> **ఉన్నతాధికారులకు నివేదిస్తాం : దుర్గాప్రసాద్ (డీఈవో)**
>
> గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులు ఇంకా చాలా పాఠశాలల్లో పూర్తి కాలేదు. నిధుల కొరత ఉంది. కొత్త ప్రభుత్వానికి మన ఊరు మన బడి పనుల పురోగతిపై నివేదిస్తాం. ఇప్పటి వరకు టెండర్లు పూర్తయిన పాఠశాలలు అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తయ్యేలా అన్ని చర్యలు చేపడుతున్నాం.

46 పనులకు టెండర్‌లు నిల్

జిల్లాలో మొదటి దశలో 108 పాఠశాలలను ఎంపిక చేయగా 62 పాఠశాలల్లో పనులు జరుగుతుండగా ఇంకా 46 పాఠశాలల్లో పనులకు టెండర్‌లు కాలేదు. వేల్పూర్ మండలంలో 5 పాఠశాలలు ఎంపిక కాగా ఐదు పాఠశాలలకు ఇంకా టెండర్‌లు పూర్తికాలేదు. ఆర్మూర్ అర్బన్‌లో 7 పాఠశాలలు ఎంపిక కాగా 4 పాఠశాలలకు టెండర్‌లు కాలేదు. ముప్కాల్ మండలంలో 4పాఠశాలలు ఎంపిక కాగా నాలుగింటికి టెండర్‌లు కాలేదు. ఇందల్‌వాయి మండలంలోని 4, కోటగిరి మండలంలో 3, జక్రాన్‌పల్లి మండలంలో 3, నవీపేట మండలం 3, సిరికొండ 3, మోర్తాడ్ 3, మోపాల్ 2, బాల్కొండ 2, నిజామాబాద్ రూరల్ 2, బోధన్ అర్బన్, ఆర్మూర్ రూరల్, డిచ్‌పల్లి, మాక్లూర్, నందిపేట, మెండోర, ఎడపల్లి మండలాల్లో ఒక్కో పాఠశాలకు టెండర్‌లు పూర్తికాలేదు. ప్రభుత్వం నుంచి చేసిన పనులకు నిధులు విడుదల కాకపోవడంతో టెండర్‌లు వేసేందుకు కాంట్రాక్టర్‌లు ముందుకు రావడంలేదు.



ఛాంపియన్‌గా నిలిచిన జిల్లా జట్టు

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో
ఛాంపియన్‌గా జిల్లా బాలికల జట్టు

సుభాష్‌నగర్, జనవరి 14: ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలో జిల్లా బాలికల జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. సిద్ధిపేటలో ఈనెల 12 నుంచి 14 వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో జిల్లా బాలికల జట్టు ఫైనల్‌లో మహబూబ్‌నగర్ జట్టుపై 10-0తో ఘన విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. బాలుర జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయిలో నిలిచిన జట్టుకు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ జట్టుకు కోచ్ మేనేజర్లుగా మర్కంటి గంగామోహన్, వినోద్, జోష్న, రాజేందర్, గంగాధర్‌లు వ్యవహరించారు. ఇందులో అత్యంత ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి గంగామోహన్ తెలిపారు. బాలికల విభాగంలో సింధు, నేహశ్రీ, మధు, ఎం.ప్రణీత, స్వప్న, ప్రహర్షికలు, బాలుర విభాగంలో తిరుపతి, శ్రావణ్‌లు ఎంపికైనట్లు తెలిపారు.

సంక్రాంతి సందడి

- ఇళ్ల ముంగిట వేసిన రంగవల్లులు
- ముగ్గుల్లో గొబ్బెమ్మల అలంకరణలు
- చిన్నారుల గాలిపటాలు
- అంబరాన్నంటుతున్న సంబురాలు
- జిల్లాలో నేడు సంక్రాంతి వేడుకలు





జిల్లాలో ఊరూరా సంక్రాంతి సందడే కనిపిస్తోంది. ఇంటి వాకిళ్ల రంగు రంగుల ముగ్గులు, గుమగుమలాడే పిండి వంటకాలు సంక్రాంతి పండుగకు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. పట్టణాల నుంచి పల్లెలకు చేరుకున్న ప్రజలు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటున్నారు. చిన్నారులు గాలిపటాలతో సందడి చేస్తున్నారు. ఆదివారం భోగిపండుగతో ప్రారంభమైన సంక్రాంతి మంగళవారం కనుమతో ముగియనుంది. పండుగ నేపథ్యంలో మార్కెట్‌లన్నీ సందడిగా మారాయి. కొనుగోలు, అమ్మకందారులతో కిటకిటలాడాయి.

(న్యూస్ నెట్‌వర్క్, నిజామాబాద్)











నగరంలో పండుగ సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు











టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ

భీంగల్‌లో క్రికెట్ టోర్నీ ప్రారంభం

భీమ్‌గల్ రూరల్, జనవరి 14: భీమ్‌గల్ పట్టణంలో బొర్ర హన్మాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్వర్గీయ వేముల మంజులమ్మ స్మారక క్రికెట్ టోర్న మెంట్‌ను ఎంపీపీ ఆర్మూర్ మహేష్ ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథులుగా జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య, కన్నెసురేందర్, బోర లింగం, మల్లెల ప్రసాద్, బోదిరె తిరుపతి, బొర్రహన్మాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్వర్గీయ వేముల మంజులమ్మ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి పేరు మీద బొర్ర హన్మాన్ యూత్ సభ్యులు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు.

సుర్బిర్యాల్‌లో ముగిసిన క్రికెట్ టోర్నీ



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న సర్పంచ్

ఆర్మూర్‌రూరల్, జనవరి 14: ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్‌లో అర్ధరాత్రి పండగను నిర్వహించిన క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. గ్రామంలో గత 12 ఏళ్లుగా ఎస్‌బీఎల్ టోర్నీ నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం మాసగోని తిరుపతిగౌడ్ స్మారకార్థం నిర్వహించిన పోటీలో 16 జట్లు పాల్గొన్నాయి. ఇందులో యూత్ ఆఫ్ హిందుస్థాన్ జట్టు ప్రథమ స్థానంలో నిలవగా అరుంధతియూత్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. బెస్ట్ బ్యాటర్‌గా దాసరి శ్రీకాంత్, బెస్ట్ ఆల్‌రౌండర్‌గా అఖిల్‌లు నిలిచారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. విజేతలకు సర్పంచ్ సవిత గణేష్ ట్రోఫీ, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సిరిష నవీన్, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిని కాపాడాలి

నవీపేట, జనవరి14: సనాతన భారతీయ సంస్కృతిని ప్రతీ ఒక్కరు కాపాడాలని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ వారే దస్తగిరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి మందిరం ఆవరణలో సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా ఆర్ఎస్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతీయ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు ఉందని దానిని కాపాడాలని ఆయన కోరారు. ఆపద కాలంలో సేవరంగంలో పాల్గొనడానికి ఆర్ఎస్ఎస్ ముందు వరుసలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, మేక దయానంద్, నాంపల్లి వసంత్‌కుమార్, శేఖర్, మేక రమేష్, కృతిక్, ఈశ్వర్, మణిదీప్ తదితరులున్నారు.

ఆర్మూర్‌లో ఆవుకు అంత్యక్రియలు

ఆర్మూర్‌టౌన్, జనవరి14: పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవుకు అంత్యక్రియాలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆవు ఆదివారం మృతి చెందడంతో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గోరక్ష ప్రముఖ్ శ్రీధర్, జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, నగర అధ్యక్షుడు గంగచరణ్, కార్యదర్శి కొంగి రవి, వ్యవస్థ ప్రముఖ్ బోచ్‌కర్ నిఖిల్, అజయ్, పవన్, ప్రేమ్, శోభ, తదితరులు పాల్గొన్నారు.

హసాకొత్తూర్‌లో ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సభ్యులు

కమ్మర్‌పల్లి, జనవరి 14: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని హసాకొత్తూర్ గ్రామంలో ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాని మహదేవ స్వామి ఆలయంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సీహెచ్ మాధవి, ఆర్ వనిత, ఎం శ్రీనిధి, సీహెచ్ సంజన, అనన్య విజేతలుగా నిలవగా వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, నోముల నరేందర్, వీడీసీ అధ్యక్షుడు కొమ్ముల రజనికాంత్, కార్యదర్శి కుందారం శ్రావణ్, ఉపాధ్యక్షుడి రాజుల చిన్నబాలయ్య, కోశాధికారి రాదారపు నర్సయ్యపెద్ది ధన్‌రాజ్, కొమ్మె అంజన్న, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

డిచ్‌పల్లి, జనవరి 14: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతిరెడ్డిని డిచ్‌పల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా భోగి సంబరాలు



డిచ్‌పల్లి బెటాలియన్‌లో బోగి మంటలు

డిచ్‌పల్లి, జనవరి 14: మండలంలో భోగిని ఘనంగా జరుపుకున్నారు. ధర్మారం(బి) వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణం వేద బ్రహ్మణులు నిర్వహించారు. ఏడో బెటాలియన్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం వేకువజామున బోగి మంటలు ఏర్పాటు చేశారు.

● ధర్మారం(బి)లో కోళ్ల పందెలు

మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలో సంకాంత్రి పర్వదినం సందర్భంగా కోళ్ల పందెలు జోరుగా సాగాయి. కొందరు యువకులు కోళ్ల పందెల్లో డబ్బులు పందెం కాశారు.

జిల్లా అంతటా భోగి సంబరాలు



భోగీ మంటలు నిర్వహిస్తున్న జాగృతి సభ్యులు



మోర్తాడ్‌లో భోగి సంబరాల్లో పాల్గొన్న మహిళలు



ఆర్మూర్‌లో గాలిపటాలను కొనుగోలు చేస్తున్న యువకులు



మామిడిపల్లిలోని ఆదర్శనగర్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు, మహిళలు

బోధన్ రూరల్, జనవరి 14: సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని ఆచన్‌పల్లి తదితర ప్రాంతాల్లోని కాలనీలలో ఆదివారం భోగీ మంటలు కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఒక రోజు ముందు భోగీ మంటలు నిర్వహించడం అనవాయితీగా వస్తోందని కాలనీవాసులు తెలిపారు. మహిళలు, పిల్లలు, పెద్దలు ఒక చోట చేరుకుని భోగీ మంటలు పెట్టామన్నారు. ఈసందర్భంగా కాలనీ వాసులు సంక్రాంతి, భోగీ పండుగ విశిష్ఠతను కాలనీ వాసులకు వివరించారు. ఈసంవత్సరం అంతా పాడి పంటలు చల్లగా ఉండాలని, ప్రజలందరూ ఆయుఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ల్యాండ్స్ కమ్యూనిటీ నిర్వాహకులు నాగేష్ బాబు, గంగాధర్ పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, వెంకటేశ్వరరావు, అప్పలనాయుడు, శ్రీనివాస రావు, నాయినికృష్ణ, రాంరెడ్డి, శివారెడ్డి, పట్టణంలోని వివిధ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో ఆదివారం భోగీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఇళ్ల ముంగిట భోగీ మంటలు వేసి మంట కాగారు. పదేళ్ల లోపు ఉన్న పిల్లలకు భోగీ పండుగను పురస్కరించుకుని చెరకు ముక్కలు, బంతిపూలు, రేగుపండ్లు పోశారు. ఇలా చేయడం వల్ల పిల్లలకు ఆరోగ్యం, ఆయుషు లభిస్తాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇళ్ల ముందు గొబ్బెమ్మలు, ముత్యాల ముగ్గులు ఏర్పాటు చేశారు. గ్రామాలలో చిన్నారులు గాలిపటాలు ఎగరేస్తూ సంబరాలు నిర్వహించారు.

ఖిల్లా: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాజీ మంత్రి, మాజీ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో భోగిని సకల సంపదులతో సంక్రాంతిని కన్నుల పండుగగా కనుమను జరుపుకోవాలని తెలిపారు. సంక్రాంతి రైతుల పండుగ అని వానాకాలం పంట కోతలు పూర్తయి ధాన్యం ఇంటికి చేరిన సమయంలో రైతులు జరుపుకునే పండుగ సంక్రాంతి అని తెలిపారు. భోగి మంటలు, గాలిపటాల సందడితో పాటు తెలంగాణ సంప్రదాయ పిండి వంటలతో ఈ మూడు రోజులు ప్రజలు అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు.

ధర్పల్లి: మండలంలో భోగి పండుగ వైభవంగా ఆదివారం జరుపుకున్నారు. వివిధ ప్రదేశాల్లో ఉన్నవారు విద్యార్థులు స్వగ్రామానికి చేరుకోవడంతో ఇండ్లు కలకలలాడాయి. యువకులు పతంగులు ఎగరవేయడంలో పోటీ పడ్డారు. మహిళలు ఉదయం నుంచి రంగవళ్లులతో బిజీ బిజీగా గడిపారు. పిండి వంటలతో గుమగుమలాడాయి. ధర్పల్లి గ్రామస్తులకు సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్‌రాజ్, వీడీసీ చైర్మన్ అర్గుల రాజేశ్వర్‌రెడ్డి, భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని సంక్రాంతి సంబరాలు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈసందర్భంగా రంగువల్లులకు కావల్సిన వివిధ రకాల కలర్‌లను, అలాగే పిల్లలు, యువకులు గాలిపటాలను కొనుగోలు చేసి సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఆదర్శనగర్ కాలనీలో ఆదివారం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వ దినం పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాలనీకి చెందిన విద్యార్థినిలు,యువతులు అధికసంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి రసజ్ఞ, ద్వితీయ బహుమతి రిషితలు సాధించగా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డిష్ ప్రకాష్, ఉపాధ్యక్షుడు గడ్డం గోపి,భూపేందర్, శ్యామ్, రాజు, శరత్‌చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం భోగి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో ప్రత్యేక పూజలు చేసి చిన్నారులకు భోగిపండ్లు వేశారు. ఈ సందర్భంగా పండగ సందర్భంగా పిండి వంటలు చేసుకున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా పెద్దలు, యువకులు, చిన్నారులు కలిసి సంక్రాంతి వేడుకలు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బె మ్మలు పేర్చారు. పెద్దలు, యువకులు, చిన్నారులు గాలిపటాలు ఎగురవేసి ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

కమ్మర్‌పల్లి: మూడురోజులపాటు జరుపుకునే సంక్రాంతి పర్వదిన వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా భోగభాగ్యాలను అందించే భోగీమంటలతో, రంగురంగుల ముత్యాల ముగ్గులతో తెలుగు లోగిళ్ల కలకలలాడాయి. భోగిమంటలు వేసి తమకష్టాలు తొలిగిపోవాలని, పాతజ్ఞాపకాలు తొలగిపోయి కొత్త జీవితాలను అందించాలని ఇంటిల్లపాది అగ్నిదేవుడిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు.

పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 23వార్డు విద్యానగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో బాలికలు పాల్గొని రంగురంగుల ముగ్గులు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిమియర్ గంగారెడ్డి, కమిటీ అధ్యక్షుడు డమాంకర్ శ్రీనివాస్, కోటగిరి నర్సయ్య, పోలాస లక్ష్మణ్, మహిళలు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని 12వార్డులో భోగి పండగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మహిళలు కల్లపుచల్లి ఇంటి ముందు ముగ్గులు వేసుకున్నారు. అనంతరం భోగి మంటలను కాల్చుకున్నారు. ఆర్యసమాజ్ వైదిక పద్దతిలో జరుపుకున్న భోగి మంటల కార్యక్రమాన్ని జక్కం పృధ్వీరాజ్ నిర్వహించారు. సంక్రాంతి పండగ భోగితోనే ప్రారంభమవుతుందని, ఉత్తరాయణం కాలం మొదలయ్యే ముందు రోజు విపరీతంగా ఉండే చలిని తట్టుకునేందుకు తెల్లవారు జామున భోగి మంటలను వేస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జక్కం శ్రీనివాస్, నర్సయ్య, రవీందర్, దామోదర్,చక్రధార్,పిల్లలు,మహిళలు పాల్గొన్నారు.

రాణాకలాన్ రైతు రాజిరెడ్డిపై కేసు నమోదు



కబ్జా చేసిన డి 46 కెనాల్ భూమిని పరిశీలిస్తున్న ఇరిగేషన్, పోలీస్ అధికారులు

ఎడపల్లి, జనవరి14: ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామానికి చెందిన రైతు రాజిరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎడపల్లి ఎస్సై విక్రమ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాణాకలాన్ గ్రామ శివారులోని నిజాంసాగర్ డి 46 కెనాల్ కాలువ భూమిని ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నాడని ఆయనపై ఇరిగేషన్ ఏఈ రాజ్యలక్ష్మి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సంఘటనా స్థలాన్ని ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి ఆయనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సిద్ధుల గుట్టపై ప్రత్యేక పూజలు



సిద్దులగుట్టలో పూజలు చేస్తున్న కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి

పెర్కిట్, జనవరి14: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై ఆదివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జీ పొద్దుటూరి వినయ్‌రెడ్డి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.పంచామృతాలతో శివలింగానికి అభి షేకాలు చేశారు. ఆలయ అష్ఠాన పండితుడు కుమార్‌శర్మ వినయ్‌రెడ్డిని శాలు వతో సత్కరించారు. సిద్దులగుట్టపై గల పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిద్దులగుట్ట కమి టీ సభ్యులు సుమన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి

జక్రాన్‌పల్లి, జనవరి14: ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ ప్రక్రియ వంద శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీవో బ్రహ్మానందం తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారని తెలిపారు. మండలంలోని 21గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో 14వేల 749దరఖాస్తులు రాగా ఆన్‌లైన్‌లో వందశాతం ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. అన్ని గ్రామాల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని తెలిపారు. గడువుకు ముందే ఆన్‌లైన్‌లో ఈ దరఖాస్తులను వందశాతం నమోదు చేసి పూర్తి చేశామన్నారు.

గాలిపటాలు ఎగరేస్తున్నారా..తస్మాత్ జాగ్రత్త



డొంకేశ్వర్‌లో గాలిపటాలను ఎగురవేస్తున్న పిల్లలు

డొంకేశ్వర్, జనవరి14: సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఎక్కడ చూసిన పతంగులే కనిపిస్తాయి. ఎత్తయిన భవనాలు ఎక్కడ చూసిన సందడే. కొంత మందికి పతంగులు ఎగుర వేయడం అంటే మహాసరదా. దీన్ని ఒక క్రీడాగా అనుకొని పతంగులు ఎగరేస్తారు. కొన్ని ప్రాంతాలలో పతంగుల పోటీలు కూడా నిర్వహిస్తారు. భవనాలు, మైదానాలలో ఎక్కడ చూసినా పతంగులు ఎగురవేస్తూ కనిపిస్తారు. సరదగా ఎగురవేసి ఈ పతంగులతో ప్రమాదం కూడా పొంచి ఉందని గమనించాలి. గాలిపటాలు ఎగురవేసి సమయంలో ఏ మాత్రం కూడా తొందరపడకూడదు. సంబరంగా సంక్రాంతి జరుపుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిందే. పిల్లలు పతంగులు ఎగురవేస్తున్నప్పుడు తల్లిదండ్రులు ఆధ్వర్యంలో ఎగురవేయాలి. చైనా మాంజా వాడుకూడదని ప్రభుత్వం నిషేధించింది.స్లాబ్ పైకి ఎక్కి పతంగులు ఎగురవేసి సమయంలో కరెంటు వైర్లు ఉన్నాయా లేవా అని చూసుకోవాలి. ఉంటే కనీసం వైర్లకు వంద మీటర్ల దూరం పాటించాలి.

విద్యుత్ స్తంభాలపై చిక్కుకుంటే వదిలేయండి

పతంగులు విద్యుత స్తంభాలపై చిక్కుకుంటే వాటిని వదిలివేయండి. వాటి తీసే ప్రయత్నం చేయకండి తెగిపడిపోతున్న గాలిపటలను పట్టుకోవడానికి పరుగులు తీయకండి. పరుగులు తీయడం వల్ల రోడ్డుపై వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రోడ్డుపై వెళ్లే వారు కూడా అప్రమత్తంగా ఉండాలి. వాహనాలపై వెళ్లేవారు నడుచుకుంటూ వెళ్లే సరికి మెడకు కోసుకుపోయే ప్రమాదంఉంటుంది.అప్రమత్తంగాఉండి ప్రయాణం సాగించాలి.

విద్యుత్ వైర్ల దగ్గర జాగ్రత్త పాటించాలి

పతంగులు ఎగురవేసివారు విద్యుత్ స్తంభాలకు ట్రాన్స్‌పార్మర్లకు దూరంగా ఉండి మాంజా దారాలు విద్యుత్ వైర్లకు చుట్టుకొని విద్యుత్ ఘాతం జరిగే అవకాశం ఉంటుంది. ఇనుప వస్తువులు విద్యుత్ సరఫరా అయ్యే సామగ్రిని చేతిలో పట్టుకోవద్దు ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి.

- అశోక్, విద్యుత్ శాఖ ఏడీఈ, నందిపేట్

జిల్లాలో ఆగని గల్ఫ్ ఏజెంట్‌ల మోసాలు



డిచ్‌పల్లిలో బోర్డు తిప్పిన ఓ టూర్స్ అండ్ ట్రావెల్స్



రాస్తారోకో చేస్తున్న మోసపోయిన గల్ఫ్ బాధితులు (ఫైల్)



ఎస్సై తో మాట్లాడుతున్న బాధితులు (ఫైల్)

డిచ్‌పల్లి,జనవరి 14: నిజామాబాద్ జిల్లాలో గల్ఫ్ ఏజెంట్ల మోసాలు రోజురోజుకు అధికమవుతున్నాయి. పోలీసుల అలసత్వం కూడా దీనికి తోడు అవుతోందని బాధితులు అన్నారు. నకిలీ గల్ఫ్ ఏజెంట్‌లను గుర్తించాల్సిన పోలీసులు పట్టించుకోకపోవడంతో గల్ఫ్ ఏజెంట్‌లు రెచ్చిపోతున్నారు. గ్రామాల్లో నిరుద్యోగ యువతను మోసం చేసి గల్ఫ్‌లో లక్షల రూపాయలు సంపదించవచ్చని మోసపూరిత ప్రకటనలు చెబుతూ యువతను ఆగం చేస్తున్నారు. వాటిని నమ్మిన యువకులు గల్ఫ్ వెళ్లాలని కుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చి అప్పులు తీసుకొచ్చి ఏజెంట్లకు చెల్లిస్తున్నారు. ఈ నకిలీ ఏజెంట్లు తీరా సమయానికి మోసం చేస్తూ డబ్బులు చెల్లించుకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. ఇలా జిల్లాలో ఏన్నో సంఘటన లు జరిగాయి. నాలుగైదు నెలల కిందట డిచ్‌పల్లి మండలానికి చెందిన ఏ ఏజెంట్ 150మంది నిరుద్యోగులను మోసగించి గల్ఫ్ పంపిస్తానని రూ.లక్షలల్లో వసూలు చేసి పారిపోయాడు, నిందితుడు ఇప్పటి వరకు దొరకకపోవడం గమనార్హం. ఇలాంటి ఘటనలు ఇప్పటికే చాలా పోలీస్ స్టేషన్‌ల్లో కేసు కూడా నమోదు అయింది. యూఏఈ, బెహరాన్, మలేషియా, గల్ఫ్‌దేశాలకు పంపిస్తామని అక్కడ లక్షల్లో జీతభత్యాలు ఉంటాయని నిజామాబాద్‌కు చెందిన ఓ ఏజెంట్ రూ.లక్షల వసూళ్లు చేసి పదుల సంఖ్యలో యువతను మోసం చేశారు. వారికి రేపు మాపు అనుకుంటూ కాలం గడిపాడు ఈ విషయం గ్రహించిన యువకులు నిజామాబాద్‌లో ఏజెంట్ ఇంటి వద్ద ఆందోళనకు దిగారు. డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని ఏజెంట్ హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు. పోలీసులకు కనీసం ఫిర్యాదు ఇవ్వలేదు. అదే విధంగా ఆర్మూర్‌లో ఏజెంట్లు ఇంటర్వ్యూల పేరిట 22మంది వద్ద రూ.50వేల చొప్పున వసూళ్లు చేశారు. వారికి ఖతర్ దేశంలో వీసా ఇప్పిస్తానని నమ్మించి నకిలీ ఏజెంట్లు కనబడకుండా తిరగుతున్నారు. ఇలా జిల్లాలో ఏన్నో ఘటనలు జరుగుతున్న పోలీసులు మాత్రం సీరియస్‌గా తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కుటుంబంలోని అప్పులు తీర్చాలని, సోదరిమనుల పెళ్లిలు చేయాలని కొందరు, నూతనంగా ఇళ్లు నిర్మించుకోవాలని మరికొందరు. గంపెండు ఆశలతో గల్ఫ్ వెళ్లి నాలుగు రూపాయలు సంపాదించుకుందామని ఆశతో ఏజెంట్లను ఆశ్రయిస్తున్న నిరుద్యోగులు నట్టేట మునుగుతు న్నారు. దీంతో వీరి కుటుంబాలు ఆర్థికంగా మరింత నష్టపోయి రోడ్డునపడుతున్నాయి. జిల్లాలో ఆర్మూర్‌తో పాటు డిచ్‌పల్లి, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, భీంగల్, సిరికొండ,బాల్కొండ ప్రాంతాల్లో ఈ నకిలీ ఏజెంట్ల మోసాలు అధికంగా జరుగుతున్నాయి. సిరికొండ మండలంలోని కొండూర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు నకిలీ ఏజెంట్లు ఇటీవల పదుల సంఖ్యలో నిరుద్యోగులను దుబాయి పంపిస్తానని వారి వద్ద నుంచి లక్షల రూపాయలు మోసం చేశారు. దుబాయి పంపకపోవడంతో బాధితులంత ఆనకిలీ ఏజెంట్ ఎదుట ఆందోళనకువచ్చారు. విషయం పొక్కకుండా ఏజెంట్ జాగ్రత్త పడ్డాడు, వారికి డబ్బులు తిరిగి డబ్బులు చెల్లిస్తానని హామీ ఇవ్వడంతో బాధితులు శాంతించారు. ఇలా ఎంతో మంది నకిలీ ఏజెంట్ల మోసాలతో జిల్లాలో చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి ఇప్పటికైనా జిల్లా పోలీసు అధికారులు స్పందించి గ్రామాల్లోని నకిలీ ఏజెంట్‌లపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

కోనేరులో కాలుజారి పడి ఒకరి మృతి

నందిపేట, జనవరి14: నందిపేట మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామశివారులో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయం కోనేరులో బుధవారం కాలుజారి పడి ప్రమాదవశాత్తు కాలు జారిపడి బాడోల్ల గంగాధర్(47) అనే వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై జి.రాహుల్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బాడోల్ల గంగాధర్ దైవదర్శనం కోసం నందిపేట మండలంలోని కుద్వాన్‌పూర్ రేణుక ఎల్లమ్మ దర్శనం కోసం వచ్చారు. కాలు జారీ పడి కొనేరులో మునిగిపోవడంతో ఆలయ పూజరి కులకర్ణి మహేష్‌శర్మ బాధిత కుటుంబసభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో మృతుని కుమారుడు బాడోల్ల అభిలాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.రాహుల్ పేర్కొన్నారు.

డొంకేశ్వర్‌లో ఆధార్ కేంద్రం లేక అవస్థలు



డొంకేశ్వర్ మండలం ఇదే..

డొంకేశ్వర్, జనవరి14: డొంకేశ్వర్ మండలంలో ఆధార కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అందజేసి ప్రతీపథకానికి ఆధార్‌కార్డు అవసరం పడుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తులకు కుటుంబసభ్యుల ఆధార్‌కార్డు జతచేయడంతో ప్రజలలో ఆందోళన చెందుతున్నారు. ఆధార్‌కార్డు లేని వారు ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. సరైన సమయానికి సర్వర్ పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధార్ కార్డు కోసం ఉమ్మడి నందిపేట్ మండలానికి వెళ్లి ఆధారకార్డు నమోదు చేసుకొని వస్తున్నారు. కొన్ని సమయాలలో సర్వర్ ప్రాబ్లం ఉన్నప్పుడు ఆధార్ నమోదు కానీ ఎడల మళ్లీ వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేక 15కిలోమీటర్ల దూరం వెళ్లి ప్రయాణం ఖర్చులు భరించి ఆధార సరి చేసుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం రేషన్‌కార్డులలో పేర్లు నమోదు అవకాశం కల్పించడంతో ఆధార్‌కార్డు తప్పనిసరి అవసరం ఉండడంతో చిన్న పిల్లలై ఆధారకార్డుల కోసం నానా అవస్థలు పడుతున్నారు. చిన్న వయస్సులోనే ఆధార్ నమోదు చేయడం వల్ల ఐదు ఏళ్ల దాటిన తర్వాత మళ్లీ బయోమెట్రిక్ చేసుకోవాల్సి ఉంటోంది. దీంతో వారిని ఆధార్ కేంద్రానికి తీసుకెళ్లి అక్కడ తిరిగి మళ్లీ దరఖాస్తు చేయించుకోవాల్సి వస్తోంది. డొంకేశ్వర్ మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు అయితే నమోదు చేసుకోవడానికి సలువుగా ఉంటోందని ప్రజలు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉంటుందని అధికారులు స్పందించి త్వరగా ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి



డొంకేశ్వర్ మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి. ప్రజలకు ఆధార్ కేంద్రం లేక ఇబ్బందిపడు తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల కోసం ఆధార్ కార్డు తప్పనిసరి అవసరం పడుతుండడంతో ఇక్కడ అందుబాటులో లేక నందిపేట్ వెళిళ ఆధారకార్డు నమోదు చే సుకోవాల్సి వస్తుంది. అధికారులు స్పందించి త్వరగా ఆధార్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలి.

-మారంపల్లిగంగాధర్,రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు

ఘనంగా గోదారంగనాథస్వామి కల్యాణం



బోధన్‌లో గోదారంగనాథుల కల్యాణ మహోత్సవ దృశ్యం



జలాల్‌పూర్‌లో..



ఆర్మూర్ రామాలయంలో...

బోధన్ రూరల్, జనవరి 14 : బోధన్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ నిత్యం గోవింద నామస్మరణ చేస్తే సకల శుభాలు కలుగుతాయని, కలియుగ దైవం వేంకటేశ్వర స్వామియేనని ఆయన పేర్కొన్నారు. ప్రతీరోజు ఆలయ ప్రదక్షిణలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పబ్బ మురళి, వెంకటేశ్వర రావు, హరిబాబు, భక్తులు వెంకటరమణరావు, ఎంగయ్య, పెంటయ్య చారి, అచ్చిరెడ్డి, సూర్యనారాయణచారి, నారాయణచారి,ప్రవీణ్,గోవర్ధన్, చంద్రప్రకాష్, అశోక్‌లు పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో రంగనాథస్వామి దేవాలయంలో ముప్కాల్ మండలంలోని నల్లూర్ గ్రామంలో లడ్డుబాలాజీ మందిరం గోదాదేవి కల్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆదివారం సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని గోదాదేవి రంగనాథుల ఉత్సవాలకు జలాభిషేకం నిర్వహించి పల్లకీలో ఊరేగించి కల్యాణ వేదికపై ఉత్సవమూర్తులకు ఆశీస్సులను చేసి స్థానిక పురోహితుల వేదమంత్రోచ్ఛారణాల మధ్య కల్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణం తిలకించారు. ప్రతీ ఏటా సంక్రాంతి పురస్కరించుకొని స్వామివారి కల్యాణం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పెర్కిట్:ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి వేంకటేశ్వర కాలనీలో లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ అస్థాన పండితులు ఆనందాచార్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం భోగి రోజున కమిటీ ఆధ్వర్యంలో కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించాలని తెలిపారు. అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రాంనగర్ రామాలయంలో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గోదాదేవి కల్యాణం నిర్వహించారు. ఆలయంలో వేదపండితులచే గోదాదేవి కల్యాణం జరిపించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గంగామోహన్‌చక్రు,సుంకరిఈశ్వరి రంగన్న, పాన్‌శీను, కోల్ చంద్రశేఖర్, బెల్దారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: ఎడపల్లి మండలలంలోని జానకంపేట గ్రామ శివారులో గల లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఆదివారం గోదాదేవి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు విగ్రహమూర్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈఉత్సవ వేడుకలలో ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ తాళ్ల విజయ్‌కుమార్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈవేడుకల్లో గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

భీమ్‌గల్‌రూరల్, జనవరి14: భీమ్‌గల్ పట్టణం ఆదర్శ నగర్ కాలనీలో రామవత్ తుక్కాజీనాయక్ ఇంట్లో ఆదివారం పేకాట ఆడుతుండగా భీమ్‌గల్ ఎస్సై హరిబాబు పట్టుకు న్నారు. గత కొద్ది రోజులుగా రమావత్ తుక్కాజీ నాయక్ ఇంటిలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం ఉంది. పక్క సమాచారం మేరకు ఆదివారం దాడులు చేయగా పేకాట రాయుళ్లను పట్టు కున్నట్టు ఎస్సై హరిబాబు తెలిపారు. మొత్తం ఏడుగురు నిందితులను అదు పులోకి తీసుకొని వారి వద్ద నుంచి 52ప్లేయింగ్‌కడ్స్, రూ.21వేల200 నగదు ను స్వాధీనపర్చుకున్నట్టు తెలిపారు. ఇట్టి వారిని అదుపులోకి తీసుకొని ఏ1 రమావత్ తుక్కాజీ, ఏ2 జొన్న లింగం, ఏ3 మోత్కురిబాబురావు, ఏ4 తోట రాజశేఖర్, ఎ5 మహమ్మద్, జోషరాం, ఏ6 మల్కి సదానంద్, ఏ7 కొండం అర్జున్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

విద్యార్థుల అవస్థలను పట్టించుకునేదెవరు?

● జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం ● దోమలు, క్రిమికీటకాలు, విషపురుగులతో సాహసం ● ఇబ్బందుల్లో విద్యార్థులు


కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం


పాఠశాల పక్కనే డ్రైనేజీ నీరు


డ్రైనేజీ నీరు నిలిచి ప్రమాదకరంగా మారిన పాఠశాల ప్రహరీ

ఆర్మూర్‌టౌన్, జనవరి14: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, మామిడిపల్లి గ్రామాలు మధ్య తిరుమల కాలనీలో కస్తూర్బా గాంధీ పాఠశాల, తెలంగాణ మోడల్ పాఠశాలలు పక్కపక్కనే ఉన్నాయి. ఈపాఠశాలలోని విద్యార్థులకు విద్యను బోధించ డానికి భవంతులు చక్కగానే ఉన్న విద్యార్థులు డ్రైనేజీ మురికినీరు వల్ల నానా అవస్థలు పడుతున్నారు. విద్యార్థుల అవస్థలపై జిల్లా అధికారులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారు లేరు. సంవత్సరానికి ఒకసారి తూతూ మంత్రంగా పాఠశాలకు వచ్చి పరిశీలించి వెళ్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించడం లేదు. విద్యబోధన బాగున్న వారి అవస్థలను ఏ అధికారులు, నాయకులు గాని పట్టించుకునే నాథుడే లేడు. నిజామాబాద్ రోడ్ హైవే పక్కన ప్రైవేటు భవనంలో 2011 ప్రారంభమైన కస్తూర్బా పాఠశాల 2013లో సొంత భవనంలోకి వచ్చింది. రెండు ఎకరాల 28 గుంటల స్థలంలో పాఠశాల భవనంతో పాటు ఆట స్థలం ఏర్పాటు చేశారు. విశాలమైన ఆట స్థలం ఉండడంతో విద్యార్థినులు 2018వరకు హాకీ, బాస్కెట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలో పాల్గొన్నారు. ఇవీయే గాక అథ్లెటిక్స్ పోటీలలో 100, 200 మీటర్ల పరుగుపందెంలో గోల్డ్‌మెడల్ సాధించిన చరిత్ర కలదు. గతఐదేళ్లుగా విద్యార్థినులు ఆటలకు దూరంగా ఉంటున్నారు. విశాలమైన ఆట స్థలం ఉన్న కాలనీలో డ్రైనేజీలోని మురికినీరు, వర్షం నీరు ఆట స్థలంలో నిలిచిపోవడంతో చెరువులా మారిపోయింది. విద్యార్థినులు ఆటలకు దూర మవ్వడమే గాక ఆటస్థలంలో తుంగతో పాటు పిచ్చిమొక్కలు పెరగ డం తో పందులు సైతం స్వైరవిహారం చేస్తున్నాయి. గతంలో మోడల్ స్కూల్ హాస్టల్ భవనంలో విషపాములు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. పందులు మరణించిన సంఘటనలు ఉన్నాయి. దీంతో విద్యార్థినులు దుర్వాసతో నానాఅవస్థలు పడుతున్నారు. ఎప్పుడు ఏరాత్రి సమ యంలో విష పురుగులు వస్తాయోనని భయభ్రాంతులకు గురవుతున్నారు.అలాగే డ్రైనే జీనీరు నిలువడంతో మోడల్ పాఠశాల ప్రహరీ ప్రమా దకరంగా మా రింది.ప్రతీ సంవత్సరం జిల్లా అధికారులు వేసవి కాలంలో వచ్చి పరిశీ లించి మున్సిపల్ అధికారులతో చదును చేయించి వెళ్తున్నారు. చదును చేసిన ఒక నెల వేసవికాలం బాగుంటుంది తప్ప సంవత్సరం మొత్తం మళ్లీ అదే పరిస్థితి ఏర్పడుతుంది.ఈసమస్యకు శాశ్వత పరిష్కా రం దిశగా ఏఅధికారి, నాయకుడు ప్రయత్నించక పోవడం విడ్డూరంగా ఉంది.

● అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తపరుస్తున్న తల్లిదండ్రులు

గడిచిన ఐదేళ్లుగా రెండు పాఠశాలల మధ్య డ్రైనేజీ మురికినీరు నిలిచి చెరువుల తయారైందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టిం చుకోకపోవడంపై విద్యార్థినిల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల తర్వాత కింది భాగంలో వెంచర్‌లు ఏర్పాటు చేయడంతో, అలాగే నూతన గృహలు నిర్మించడంతో పాఠశాలల మధ్య నుంచి వెళ్లాల్సిన డ్రైనేజీ నిలిచిపోయింది. దీంతో డ్రైనేజీమురికినీరు నిండుగాపారుతూ ఆట స్థలంలోకి వెళ్తుంది.గృహనిర్మాణం వెంచర్‌లు ఏర్పాటు చేసేటప్పుడు అధికారులు పరిశీలించి ఉంటే డ్రైనేజీ నీరు నిలిచేది కాదని, అసలు సమ స్య తలెత్తేదే కాదని విద్యార్థినులు చదువు, ఆటలపై దృష్టి పెట్టేవారని వి ద్యార్థినుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శాశ్వత దిశగాసమస్యను పరిష్కరించాలని నాయకులను వేడుకుంటున్నారు.

ట్రావెల్ బస్సులో భారీ చోరీ

● బస్సులో నుంచి రూ.12లక్షల 80వేలు మాయం ●దుండగుల కోసం గాలిస్తున్న పోలీసులు


సీసీ ఫుటేజీలో అనుమానితులు

ఖిల్లా, జనవరి 14 :సారంగపూర్ వద్ద గల ఓ హోటల్ సమీపంలో ఆగి ఉన్న ట్రావెల్ బస్సులో నుంచి గుర్తుతెలియని దుండగులు రూ.12లక్షల 80వేల నగదును అపహరించిన ఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది.సహా ప్రయాణికులు బస్సులో ఉండగా ఎవరికి అనుమానం రాకుండా చోరీకి పాల్పడ్డారు. వివరాలను ఆరో టౌన్ ఎస్‌ఐ-2 మొగిలయ్య తెలిపారు. ముంబాయి నుంచి జగిత్యాలకు వెళ్తున్న బస్సు ఉదయం సుమారు 6గంటల ప్రాంతంలో సారంగపూర్ వద్ద గల ఓ హోటల్ వద్ద టీ తాగడానికి నిలపారు. అందులో ఉన్న ప్రయాణికులు దిగిపోగా మరి కొందరు మహిళ ప్రయాణికులు ఉన్నారు. వీరందరు నిదురలో ఉన్న విషయాన్ని గమనించిన దుండగులు బస్సు లో చొరబడ్డారు. ముంబాయి నుంచి జగిత్యాలకు వెళ్తున్న హన్మంతు అనే వ్యాపారీ నగదుతో ఉన్న బ్యాగును అందు లోనే ఉంచి టీ తాగడానికి కిందకు దిగాడు. వచ్చే సరికి దుండగులు ఆయన బ్యాగులో నుంచి నగదును తీసుకుని పరారయ్యారు. బాధితుడు హన్మంతు బస్సులోకి వచ్చి బ్యా గును పరిశీలించగా అందులో నగదు కనిపించలేదు. వెంటనే సమాచారాన్ని ఆరోటౌన్ పోలీసులకు ఇచ్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు.బస్సులో ఉన్న సీసీ కెమారాలను పరిశీలించారు. దుండగులు పోలీసులకు దొరకకుండా ఉండేందుకు అందులో గల సీసీ కెమారాలకు చేతులను అడ్డుపెట్టి తన పనిని కానిచ్చుకున్నారు. అయినప్పటికి వారు బస్సులో ఎక్కుతున్న చిత్రాలు సీసీ కెమారాలో నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ. మొగలయ్య కేసు నమోదు చేసుకోగా సౌత్ రూరల్ ఇన్స్‌పెక్టర్ వెంకటనారయణ కేసును పర్యవేక్షిస్తున్నారు. తోటి ప్రయాణికులు బస్సులో ఉండగానే భారీ చోరీ జరుగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు

ప్రభుత్వ అధ్యాపకుల క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, జనవరి 14: ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను జిల్లాఇంటర్మీడియెట్ అధికారి రఘురాజ్ చేతుల మీదుగా ఆయన ఛాంబర్‌లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వార్షికపరీక్షలకు సిద్ధం చేయాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని సూచించారు. కొత్తగా క్రమబద్ధీకరైన అధ్యాపకులు కళాశాల పట్ల, విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధ, ప్రతీ సంవత్సరం ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి, గ్రామ గ్రామాన ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ కృషి చేస్తున్న విధానం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే కళాశాలలో మౌలిక సదుపాయాలు వారు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని గుర్తించి ప్రశంసించారు. ఎల్లప్పుడు విద్యాబోధన పట్ల, కళాశాల మౌలిక వసతుల పరిష్కారం దిశగా ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రతీ సంవత్సరం లాగా ఈ సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు మా మిడి విఠల్, ఉపాధ్యక్షులు రాము, జాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసెల శ్రీనివాస్, సాయి ప్రసాద్, జిల్లాలోని ఆరు మండలాలకు చెందిన అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్‌ఐ

కోటగిరి,జనవరి14: పొతంగల్ మండలంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను ఆదివారం ఎస్‌ఐ సందీప్ పట్టుకున్నారు. పొతంగల్ మండల కేంద్రంలో మంజీర నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను, సుంకిని మంజీర నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

సిరికొండ, జనవరి 14: ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు ఆర్మూర్ సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో జరిగే 67వ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీలకు సిరికొండ మండలం సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి పి.వర్షిత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలో జిల్లా క్రీడాకారులకు పతకాలు



పతకాలు సాధించిన క్రీడాకారులు

సుభాష్‌నగర్, జనవరి14: జాతీయ సీనియర్ సౌత్‌జోన్ సాఫ్ట్ బాల్ పోటీలో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించినట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, మర్కంటి గంగామోహన్‌లు తెలిపారు. ఈనెల 12 నుంచి 14 వరకు జనగాం జిల్లాలో జరిగిన సౌత్‌జోన్ జాతీయ పోటీలో బాలికల విభాగంలో మమత, రాణి, సౌమ్య రాణిలు, బాలుర విభాగంలో సెంథిల్, ప్రశాంత్, అఖిల్, వినయ్‌లు పాల్గొని తెలంగాణ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించా రన్నారు. విజయంలో కీలకపాత్ర పోషించిన వీరికి పతకాలు వచ్చాయన్నారు. ఈ జట్టుకు కోచ్‌గా నరేష్ వ్యవహరించారు.